ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :165 శుక్రవారం ఏప్రిల్ 10 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# కామారెడ్డి జిల్లా దోమకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అన్ని పత్రాలు సరిగ్గా ఉన్నా

# కానుకలు హుండిలో సమర్పించు కోవాల్సిందే...

**-ఆ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ తిరే సపరేటు కాసులు కోట్లు రిజిస్ట్రేషన్ పట్టు...?**

**- రిజిస్ట్రేషనే టార్గెట్ అక్రమ వసూళ్ళే ద్యేయంగా చేసుకుని కోట్లు గడిస్తున్న కామారెడ్డి జిల్లా దోమకొండ సబ్ రిజిస్ట్రార్ ...?**

**-దోమకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రతి పనికి ఓ రేటు...**

**-తలరాత బాగోలేక అప్పుల పాలై ఉన్న భూమిని తనకా చేపించుకోవాలి అన్నా సమర్పించుకోవాల్సిందే...?**







(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం కామారెడ్డి జిల్లా దోమకొండ ):మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కథనంలో భాగంగాలిఆ కార్యాలయంలో అన్ని వున్న హుండీలో కానుకలు సమర్పించుకోవాల్సిందే,? రిజిస్ట్రేషన్ చేయాలి అంటే...?అమ్యామ్యాల మత్తులో కామారెడ్డి జిల్లా దోమకొండ సబ్ రిజిస్ట్రార్ బ్రోకర్ల చేతిలో దోమకొండ సబ్ రిజిస్ట్రార్ –పైసా ఫేక్ తమాషా దేఖ్ అన్నట్టుగా వ్యవహరిస్తున్న ఆ సబ్ రిజిస్ట్రార్ ?రిజిస్ట్రేషన్ టార్గెట్ అక్రమ వసూళ్ళే ద్యేయంగా పనిచేస్తూ కోట్లు గడిస్తున్న కామారెడ్డి జిల్లా దోమకొండ సబ్ రిజిస్ట్రార్. కార్యాలయంలో నిఘా నిద్ర పోతుంటే ధగా దండుకుంటుంది దోమకొండ. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రోజు రోజుకూ అవినీతి రాజ్యమేలుతోంది.డాక్యుమెంట్ నంబర్లను రిజిస్టర్‌లో నమోదు చేయాల్సిన అటెండర్లు పెన్సిల్‌తో కోడ్ వేసిపంపుతారు ఇక్కడ . దోమకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బ్రోకర్లు చెప్తేనే పనిచేస్తారని జిల్లాలో గుసగుసలు రిజిస్ట్రేషన్ కి వచ్చినవారి బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఇంత తంతు జరుగుతున్నా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ప్రజలు నేరుగా వెళ్తే ఏ పనీ జరుగదు.. ఏ చిన్న పనైనా బ్రోకర్లను కలవాల్సిందే.. అయితే స్లాట్ బుక్కింగ్ చేసుకున్న వారు రిజిస్ట్రేషన్ చేసుకుంటే ప్రతి డాక్యుమెంట్‌కు రూ.10,000 వేల రూపాలకు తగ్గకుండ వసూళ్లు చేస్తున్నారు. అదే నాన్ స్లాటింగ్ అయితే 20000 ఇరవై వేల రూపాయల నుండి .30,000 ముప్పయి వేల వరకు వసూళ్లు చేస్తున్నార నే విమర్శలు వస్తున్నాయి. జిల్లాలో ఎక్కడ లేని విధంగా రిజిస్ట్రేషన్లు కొనసాగుతుండటంతో సబ్ రిజిస్ట్రార్ ఇక్కడ పనిచేసేందుకు ఆసక్తి చూపుతున్నారు బహిరంగ ఆరోపణలు...ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకొని అన్ని పత్రాలతో ప్రజలు వస్తున్నప్పటికీ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది మాత్రం బ్రోకర్లు సూచించిన వారికే ప్రాధాన్యత ఇస్తున్నారు. నేరుగా వచ్చిన వారిని గంటల తరబడి కూర్చోబెట్టడంతో చివరకు వారు




సైతం బ్రోకర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి వస్తున్నదిడాక్యుమెంట్ నంబర్లను రిజిస్టర్‌లో నమోదు చేయాల్సిన అటెండర్లు పెన్సిల్‌తో సంబంధిత డాక్యుమెంట్ రైటర్ పేరు, ఎన్ని డాక్యుమెంట్లు నమోదయ్యాయో రాసుకుంటున్నారు. కార్యాలయం వేళలు ముగిసిన తర్వాత అధికారులు, సిబ్బంది వాటాలు తీసుకొని వెళ్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్ల దందాకు అడ్డుకట్ట వేయకుంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఉంటుంది. ప్రజలే భూమి, మ్యారేజ్ రిజిస్ట్రేషన్ల కోసం నేరుగా కార్యాలయానికి వచ్చేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ప్రజలు కోరుతున్నారు.. ఇంత వ్యవహారం జరుగుతున్న జిల్లాలో జాడలేని విజిలెన్స్ అవినీతి నిరోధక శాఖ అధికారులు ఇకనైనా స్పందించి సంబంధిత సబ్ రిజిస్ట్రార్ పై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్న కామారెడ్డి జిల్లా దోమకొండ ప్రజలు( వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో)



# ఎంపీ చామల కృషితో నీటి విడుదల

మనప్రజాప్రతినిది//జనగామ:రైతుల కోసమే ప్రజా ప్రభుత్వం మాజీ జెడ్పిటిసి గిరికొండల్ రెడ్డి జనగామ నియోజక వర్గం, దుల్మిట మండలం లోని అర్జున పట్ల,కమలాయపల్లి రైతులు,కెనాల్ కాలువ ద్వారా నీళ్లు రాకపోవడంతో కేనాల్ పక్కన ఉన్న గ్రామాల రైతులు చాలా రోజుల నుండి నీళ్ల కోసం ఇబ్బం దులు పడడం జరిగింది.ఈ విషయాన్ని కొంతమంది రైతులు అర్జున పట్ల మరియు కమలాయపల్లి నాయకులు మరియు రైతులు,కలిసి మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి,దృష్టికి తీసుకపోవడం జరిగింది.ఇదే విషయమై గిరి కొండల్ రెడ్డి కొంతమంది రైతులను తీసుకొని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి విషయాన్ని తెలియజేయడం జరిగింది.వెంటనే ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఈ విషయాన్ని నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డికి తెలియజేయడం తో మంత్రి వెంటనే స్పందించి రంగనాయక్ సాగర్ డ్యాం ద్వారా అర్జునపట్ల,కమలాయపల్లి మరియు జాలపల్లి చివరి వరకు నీళ్లు అందించడం జరిగింది. దీంతో గ్రామస్తులు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి మరియు మాజీ జెడ్పిటిసి గిరికొండల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.



# రైతులందరూ ఐకేపీ కేంద్రాలను పూర్తిగా వినియోగించుకోవాలి

మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ:జనగామనియోజకవర్గం,రైతులందరూ ఈ కేంద్రాలను పూర్తిగా వినియోగించుకోవాలి. ధాన్యం అమ్మకాలలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే అధికారుల దృష్టి కి తీసుకురావాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి పరి ష్కరిస్తానని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు.గురువారం జనగామ మండలం పెంబర్తి,వడ్లకొండ,ఎర్రగొల్ల పహాడ్,అడవి కేశవపూర్ గ్రామాల్లో ఐకేపీ ధాన్యం సేకరణ కేంద్రాలను ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ. పెంబర్తి, వడ్లకొండ, ఎర్రగొల్లపహాడ్,అడవి కేశవపూర్ ప్రాంత రైతు లందరూ ఈ కేంద్రాలను పూర్తిగా వినియోగించుకోవాలి.ధాన్యం అమ్మకాలలో సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలి. అవసరమైతే సివిల్ సప్లై డీఎం,కలెక్టర్‌తో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.సన్న వడ్లకు ప్రభుత్వం ప్రకటించిన బోనస్ తప్పకుండా అందుతుం దని స్పష్టం చేసారు.పాత బకాయిలు లేదా ఇతర సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలి.ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రెండున్నరేళ్లుగా రైతుల సమస్యలను నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళు తున్నామని వెల్లడించారు.గ్రామాభివృద్ధి కోసం గ్రామస్తులంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.మహిళా సంఘాలు (సమాఖ్యలు) మరింత బలోపేతం కావాలని కోరారు.మిల్లర్లు ఇబ్బందులు పెడితే కచ్చితంగా వారితో మాట్లాడి పరిష్కరి స్తానని స్పష్టం చేసారు.చెల్లింపులు ఆలస్యమైతే అధికారులతో చర్చించి త్వరగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు చేపడుతాను.జనగామ నియోజకవర్గంలోని ప్రతి కొనుగోలు కేంద్రంపై ప్రత్యేక దృష్టి పెట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాధ్యతగా తీసుకుం టానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



# గాలిపెల్లి ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి నియామకం

మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 09 ఏప్రిల్ :గాలిపెల్లి ఉప మండల కేంద్రంలోని హరి హర దేవాలయం ఆవరణలో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహణకు సంబంధించి వివిధ గ్రామాల నుండి వచ్చిన సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఖండ జాగరణ సమితి సభ్యులు బత్తిని ఆంజనేయులు, కాసుపాక కిషన్ పాల్గొన్నారు.ఉప మండలంలోని ఐదు గ్రామాల నుండి కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరయ్యారు. హిందూ సమ్మేళనం విజయవంతంగా నిర్వహిం చేందుకు హిందూ సమ్మేళన నిర్వహణ సమితిని ఏర్పాటు చేశారు.ఈ సమితి అధ్యక్షుడిగా గాలిపెల్లి గ్రామానికి చెందిన మల్లు గారి దేవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కోమటిరెడ్డి శ్రీనివాస్, కోశాధికారిగా అయ్యన్న గారి హరికృష్ణ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడు మల్లు గారి దేవేందర్ రెడ్డి ఉపాధ్యక్షులు, కార్యదర్శులు మరియు ఇతర కార్యవర్గ సభ్యులను నియమించారు.ఈ నెల 19వ తేదీ, ఆదివారం ఉదయం 9 గంటలకు హరి హర దేవాలయంలో హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు పాల్గొన్నారు.



# ఆవును జాతీయ ప్రాణి హోదా ఇచ్చి గుర్తించాలి స్వామి హేమంత్ దాస్

మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 09 ఏప్రిల్ :ఆవును (గోమాత)జాతిమాత,జాతీయ దేవత,జాతీయ ఆరాధన, జాతీయ వారసత్వం గుర్తించి గౌరవించాలని గోసంరక్షణ ప్రచరక్ స్వామి హేమంత్ దాస్ కోరారు .నందిబాబా నీలమణి వృషభ్ దేవ్ ఆధ్వర్యంలో గోమాత గౌరవం,రక్షణకై పిలుపు ప్రచారంలో భాగంగా ఈరోజు ఇల్లంతకుంట మండలానికి విచ్చేసిన స్వామీజీ మాట్లాడుతూ భారతదేశం అంతటా గోసేవ సమానంగా జరిగేలా,గోవధను పూర్తిగా నిషేధించేలా చట్టాలు రూపకల్పన చేయాలని అన్నారు.గోమాత శరీరంలో 33 కోట్ల దేవతల ఆధ్యాత్మిక శక్తి దాగి ఉంటుందని,గోమూత్రం పేడ దివ్య ఔషధాలు మరియు విషరహిత వ్యవసాయానికి ప్రాథమిక పునాది అని ,ఆవు లేకుండా భారతీయ సంస్కృతి, సంప్రదాయం, విలువలు,జీవనశైలిని ఊహించలేమన్నారు.ఏప్రిల్ 27 వ తేదీని గోమాత గౌరవ దినోత్సవంగా భావిస్తూ భారతీయులు,గోప్రేమికులు 31 డిమాండ్లతో దేశంలోని అన్నిమండల కేంద్రాల్లో సంబంధిత మండల తహశీల్దార్ లను కలిసి గోమాతను జాతిమాతగా గుర్తించేందుకు చర్యలు కోరుతూ దరఖాస్తు సంపర్పించాలని ఈకార్యక్రమం లోగోసేవకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గోప్రేమికులు ఓం సింగ్ రాజ్ పురోహిత్, శ్రీ కృష్ణ గోశాల ట్రస్ట్ అధ్యక్షులు అయ్యన్నగారి.హరికృష్ణా రెడ్డి,ట్రస్ట్ సభ్యులు మరియు బాబుసింగ్ తదితరులు పాల్గొన్నారు.



# రెండో రోజు కొనసాగిన నిరువధిక సమ్మె

మనప్రజప్రతినిధి/చేగుంట ఏప్రిల్ 09:విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్లు, అన్మ్యాన్డ్ కార్మికులు, పీస్వర్క్ కార్మికులు సమ్మె సైరన్ మో గించారు.తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ యూని యన్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీవీఏఈజేఈ) ఆధ్వర్యంలో గురువారం ట్రాన్స్ కో జెన్కో, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో వేల మంది కార్మికులు బుధవారం నుండి విధులను బహిష్క రించారు. జిల్లా విద్యుత్ ప్రధాన కార్యాలయాలు సహా, డివిజనల్,ఏఈ, సబ్స్టేషన్లు, ఇతర ఆఫీసుల ముందు నిరవధిక నిరసన దీక్షలకు కూర్చొ న్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్హతల ఆధారంగా ఆర్టిజన్ ఉద్యోగులను కన్వర్షన్ చేయాలని, విద్యుత్ పంపిణీ సంస్థల్లో పనిచేస్తున్న అన్మ్యాన్డ్ వర్కర్లనుఆర్టిజన్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థల్లో 2016 డిసెంబర్ 4వ తేదీకంటే ముందు అన్ని అర్హతలు ఉండి, ఇప్పటికీ ఔట్ గుర్తించాలని, పీస్ రేట్ కార్మికులకు జీవో నంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని, 2026 పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికు లుగా కొనసాగుతున్న వాళ్లను ఆర్టిజన్లుగా గుర్తించాలనితమ డిమాండ్ల సాధన కోసం ఇప్పటికే అనేక రూపాల్లో ఆందోళనలు చేపట్టినా..ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో చివరికి సమ్మెనోటీసులు ఇవ్వాల్సి వచ్చిందని వారు, పేర్కొన్నారు. అయినా సర్కార్ స్పందించక పోవడంతోనే సమ్మెబాట పట్టాల్సి వచ్చిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో తూప్రాన్ డివిజన్ చైర్మన్ రాజి రెడ్డి, కన్వీనర్ హరికాంత్ గౌడ్ ,డివిజన్ నాయకులు గుడాల.రవీంద్ర ప్రసాద్, వెంకటేష్ ,రాజుకుమార్, సూరి, మల్లేశం,యాదగిరి,నరేష్, తదితరులు పాల్గొన్నారు



# ఐనాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

మనప్రజాప్రతినిధి// దినపత్రిక,చేర్యాల,జనగామ:జనగామనియోజకవర్గం,కొమురవెల్లి మండలం ఐనాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు గౌరవప్రదమైన నివాస సదుపాయం కల్పించడం ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, మరియు స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గృహప్రవేశం సందర్భంగా కొత్త ఇళ్లలోకి ప్రవేశించిన లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.



# ముదిగొండలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులపై సమీక్ష

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు
- పనుల వేగం పెంచాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు
- వారానికొక ప్రణాళికతో నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశం
- నాణ్యత, పురోగతిపై సమగ్ర సమీక్ష


3

# తహసిల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 12,:చేగుంట ప్రజలు తాసిల్దార్ కార్యాలయంకు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ శివప్రసాద్ అన్నారు. చేగుంట మండల తహసిల్దార్ కార్యాలయంలో గురువారం తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి తాసిల్దార్ కార్యాలయం చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్యాల యానికి వచ్చే,వెళ్లే ప్రజల కొరకు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని . వేసవిలో తీవ్ర ఎండలు ఉండడంతో దూర ప్రాంతాల నుండి వచ్చే వారికికార్యాలయంలోనే చలివేంద్రం ఏర్పాటు చేయడంజరిగిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శివ ప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జై భరత్ రెడ్డి,,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ , సిబ్బంది పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి శ్రీకాంత్ యాదవ్,హౌసింగ్ ఏఈ శ్రీహరి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్:మల్కాజ్ గిరి కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్, జవహర్ నగర్ డివిజన్ ప్రగతి నగర్ లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది.ఈ వేడుకకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, హౌసింగ్ ఏఈ శ్రీహరి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లా వినయ్ కుమార్, స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులు సుమారు రూ.5 లక్షల వ్యయంతో నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు గృహ వసతి కల్పించడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.పేదల జీవితాల్లో ఇలాంటి సంక్షేమ పథకాలు వెలుగులు నింపుతాయని,ప్రభుత్వం అందించే సాయం సరైన విధంగా వినియోగించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం అతిథులను సన్మానించారు. ఇందిరమ్మ ఇళ్లు పూర్తి కావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ,తమకు సహకరించిన నాయకులు మరియు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లా శ్రీనివాస్, నాయకం భాస్కర్, అజయ్ కుమార్, సాయి కృష్ణ, సోమేశ్ చారి, చంద్రమౌళి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వీరన్న పేట గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం,చేర్యాల మండలం,వీరన్నపేట గ్రామంలో పశువర్ధక శాఖ ఆధ్వర్యంలోపశువులకు గాలకుంటి వ్యాధి నివారణ కోసంఉచిత టీకాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుమారు 175 పశువులకు ఉచిత టీకాలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శైలజ శివశంకర్,మాట్లాడుతూ మన గ్రామంలో పశుసంవర్ధక రంగం రైతుల జీవనాధారంలో ముఖ్యమైన భాగం.పశువులకు గాలకుంటి వంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం.ఈ టీకాల కార్యక్రమం ద్వారా పశువుల ఆరోగ్యం కాపాడబడడంతో పాటు,రైతులకు ఆర్థికంగా కూడా మేలు కలుగుతుంది.ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునితమ పశువులకు టీకాలు వేయించుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ నితిన్,గ్రామ ఉప సర్పంచ్,కిరణ్ కుమార్, వార్డు సభ్యులు,విజయ డైరీ చైర్మన్,డైరెక్టర్లు మరియు రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీ లక్ష్మి నరసింహస్వామి కాలనీ ఫేస్-1 వెల్ఫేర్ అసోసియేషన్ నివాసుల గర్జన
# మా కాలనీ – మా నిర్ణయం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్:డ్రైనేజీ, నీరు, కరెంట్ సమస్యలపై రాజీలేని పోరాటం.. నివాసితుల మాటే మాకు వేదం: అధ్యక్షుడు ఆర్.సి.శ్రీకాంత్ స్పష్టీకరణ"సంక్షేమ సంఘం అసాధారణ సమావేశంలో నివాసితుల ఏకగ్రీవ తీర్మానం.. ఇతర కమిటీల జోక్యంపై చట్టపరమైన వివరణ..బై-లాస్ ఉల్లంఘిస్తే సహించబోం.. అధ్యక్షుడు ఆర్.సి. శ్రీకాంత్ మరియు కమిటీకి నివాసితుల భారీ మద్దతు.జవహర్ నగర్, చంద్రపురి కాలనీ డివిజన్ 02 శ్రీ లక్ష్మి నరసింహస్వామి కాలనీ ఫేస్-1 నివాసులు తమ ఐక్యమత్యాన్ని చాటారు. కాలనీ సంక్షేమం మరియు అభివృద్ధి విషయంలో తామంతా ప్రస్తుత వెల్ఫేర్ అసోసియేషన్ వెంటే ఉన్నామని, ఇతర కమిటీల ఆధిపత్యాన్ని అంగీకరించబోమని నివాసితులు తేల్చి చెప్పారు. బుధవారం నాడు రోడ్ నెంబర్ 15లో జరిగిన అసాధారణ సర్వసభ్య సమావేశం (ఈజీఎం) నివాసితుల భారీ హాజరీతో ఒక కీలక మలుపుగా మారింది.నివాసితుల ఐక్యమత్యమే బలం:ఈ సమావేశంలో కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని, కాలనీ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్న బాహ్య శక్తులపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఫేస్-1 నివాసితుల తరపున నిర్ణయాలు తీసుకునే అధికారం కేవలం తమ అసోసియేషన్‌కు మాత్రమే ఉందని, "వేరే ఏ ఇతర కమిటీతో మాకు ఎటువంటి సంబంధం లేదు" అని నివాసితులు ముక్తకంఠంతో తీర్మానించారు. ఈ మేరకు వందలాది మంది సభ్యులు తీర్మాన పత్రాలపై సంతకాలు చేసి తమ పూర్తి మద్దతును ప్రకటించారు.అధ్యక్షుడు ఆర్.సి. శ్రీకాంత్ ప్రసంగం: అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.సి. శ్రీకాంత్ మాట్లాడుతూ.. "నివాసితుల ప్రయోజనాలే మాకు ముఖ్యం. డ్రైనేజీ, విద్యుత్, తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు నివాసితులు మాకు ఇచ్చిన అధికారంతో మేము ప్రభుత్వ శాఖలతో సంప్రదింపులు జరుపుతున్నాము. కాలనీ వాసుల సహకారంతో ఫేస్-×ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాము," అని హామీ ఇచ్చారు.కుమ్మరి కృష్ణ జనరల్ సెక్రెటరీ వివరణ:అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ.. "కాలనీ బై-లాస్ ప్రకారం నివాసితుల హక్కులను కాపాడటం మా బాధ్యత. ఫేస్-1 సరిహద్దుల్లో ఇతర కమిటీల ప్రమేయం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. నివాసితుల అభీష్టానికి వ్యతిరేకంగా ఎవరైనా జోక్యం చేసుకుంటే చట్టపరమైన నిబంధనల ప్రకారం ముందుకు వెళ్తామని తెలియజేశారు."కత్తర్ల కిరణ్ యాదవ్ కోశాధికారి ఆర్థిక భరోసా:సమావేశంలో కోశాధికారి మాట్లాడుతూ, కాలనీ నిధుల వినియోగంపై పూర్తి పారదర్శకత ఉంటుందని నివాసితులకు భరోసా ఇచ్చారు. "నివాసితులు చెల్లిస్తున్న ప్రతి పైసా కేవలం ఫేస్-1 అభివృద్ధి పనులకే ఖర్చు చేయబడుతుంది. నిధుల వ్యయంపై ఈ కమిటీకి సర్వసభ్య సమావేశం పూర్తి అధికారం కల్పించింది," అని వివరించారు.తీర్మానాల ముఖ్యాంశాలు:అధికార ధృవీకరణ: మౌలిక సదుపాయాల నిర్వహణ మరియు నిధుల వ్యయంపై ప్రస్తుత కమిటీకి నివాసితులు పూర్తి అధికారాలు కట్టబెట్టారు.బాహ్య కమిటీల నిషేధం: ఫేస్-× భౌగోళిక పరిధిలో ఏ ఇతర కమిటీకి ఎటువంటి హక్కు లేదని సభ ఏకగ్రీవంగా తీర్మానించింది.నివాసితుల సమ్మతి: కాలనీ సంక్షేమం కోసం తీసుకున్న ఈ నిర్ణయాలను ఉల్లంఘించే ఏ చర్య అయినా బై-లాస్ ప్రకారం చెల్లదని సభ్యులు వెల్లడించారు.ఈ కార్యక్రమం కాలనీ వాసుల మధ్య ఉన్న బలమైన ఐక్యతను చాటిచెప్పడమే కాకుండా, బాహ్య శక్తుల ప్రమేయాన్ని పూర్తిగా తిరస్కరిస్తూ ఒక చారిత్రాత్మక నిర్ణయంగా నిలిచింది. ఈ కార్యక్రమం లో వర్కింగ్ ప్రెసిడెంట్స్: మూకర రవి, రంగుల హరికృష్ణగౌరవ అధ్యక్షులు: ఎం. లక్ష్మీనారాయణఉపాధ్యక్షులు: రంగుల శంకర్ఆర్గనైజింగ్ సెక్రటరీస్: కొండ్రాతి నరేష్, కోటగిరి సంతోష్ కుమార్కార్యదర్శులు: గరడ్ మహిపత్రావు దత్త, చిక్క రఘు, కెమ్మసరం నగేష్సహాయ కార్యదర్శులు: కెమ్మసరం సుజాత, టి. సుజాత, కర్లపూడి సుమతిగౌరవ సలహాదారులు: సిల్వేరి శ్రీకాంత్, కెమ్మసరం చంద్రయ్య, పండుగ సతీష్ యాదవ్, పోలోజు శ్రీనివాస్ చారి ఈ వేడుకలో కార్యవర్గ సభ్యులు సి.హెచ్. బస్వరాజు, కనకరాజు, మణికంఠ చారి, ఎం. వంశీ, వై. మహేందర్, చట్టు చిరంజీవి, తన్నీరు నాగరాజు, కుంచాల నవీన్ కుమార్, మిత్రా గౌతమ్, ఏ. నాగచారి, ఆర్. చిత్తారి,శ్రీకాంత్, ప్రసాద్,మహేష్, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేశ భద్రతకు కొత్త వ్యూహం...

## ◆రక్షణ రంగంలో భారీ కొనుగోళ్లు
## ◆సరిహద్దుల్లో వ్యూహాత్మక బలోపేతం
## ◆స్వదేశీ పరిజ్ఞానానికి పెద్దపీట



న్యూఢిల్లీ, ఏప్రిల్ 09 (మనప్రజాప్రతినిధి): దేశ భద్రతను మరింత బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం రక్షణ రంగంలో భారీ కొనుగోళ్లకు శ్రీకారం చుట్టింది. సరిహద్దు ప్రాంతాల్లో పెరుగుతున్న ఉద్రిక్తతలు మరియు మారుతున్న అంతర్జాతీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక ఆయుధాలు, యుద్ధ విమానాలు, నౌకాదళానికి అవసరమైన అత్యాధునిక పరికరాల కొనుగోళ్లపై వేగంగా నిర్ణయాలు తీసుకుంటోంది. తాజా సమాచారం ప్రకారం వేల కోట్ల రూపాయల విలువైన ఒప్పందాలు ఇప్పటికే ఆమోద దశలో ఉండగా, కొన్ని కీలక ప్రాజెక్టులు అమలు దశకు చేరుకున్నాయి. రక్షణ బడ్జెట్‌లో సింహభాగం ఆధునీకరణకే కేటాయిస్తూ శత్రువుల కదలికలను ఎప్పటికప్పుడు పసిగట్టే నిఘా వ్యవస్థలను మెరుగుపరుస్తున్నారు. ఈ చర్యలు సరిహద్దు వెంబడి నిరంతర నిఘా ఉంచడానికి మరియు అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించడానికి దోహదపడతాయి.దేశీయ రక్షణ తయారీ రంగాన్ని ప్రోత్సహించే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. స్వదేశీ సాంకేతికతతో రూపొందిన క్షిపణులు, డ్రోన్లు మరియు యుద్ధ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు సమగ్ర చర్యలు తీసుకుంటోంది.



"ఆత్మనిర్భర్ భారత్" లక్ష్యంతో విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తూ దేశీయ సంస్థలకు పెద్ద ఎత్తున అవకాశాలు కల్పిస్తోంది. ఈ క్రమంలో ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రైవేట్ కంపెనీల భాగస్వామ్యాన్ని కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. దేశీయంగా తయారయ్యే ఆయుధాల వల్ల రక్షణ వ్యయం తగ్గడమే కాకుండా భారీగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడనున్నాయి. స్వయం సమృద్ధి సాధించడం ద్వారా అంతర్జాతీయ రక్షణ విపణిలో భారత్ ఒక కీలక ఎగుమతిదారుగా ఎదిగే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. మరోవైపు సైనిక దళాల పోరాట సామర్థ్యాన్ని పెంచేందుకు సమగ్ర శిక్షణ మరియు సాంకేతిక నవీకరణ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి. సైబర్ భద్రత, అంతరిక్ష రంగం మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక విభాగాల్లో కూడా పెట్టుబడులు పెంచుతూ భవిష్యత్ యుద్ధాలకు సైన్యాన్ని సిద్ధం చేస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని యుద్ధ క్షేత్రంలో అన్వయించడం వల్ల ప్రాణనష్టం తగ్గించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ప్రత్యేకంగా సరిహద్దు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు వేగవంతమైన దళాల కదలికకు అనుకూలమైన రోడ్లు, వంతెనల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా సైనికులు సమర్థవంతంగా విధులు నిర్వహించేలా అత్యాధునిక వసతులు కల్పిస్తున్నారు.ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో మారుతున్న భద్రతా సవాళ్లను ఎదుర్కొనేందుకు భారతదేశం అత్యంత పకడ్బందీ రక్షణ వ్యూహాన్ని అమలు చేస్తోంది. పొరుగు దేశాల నుండి పొంచి ఉన్న ముప్పులను సమర్థవంతంగా తిప్పికొట్టేందుకు త్రివిధ దళాల మధ్య సమన్వయాన్ని పెంచుతున్నారు. భారీ కొనుగోళ్లు, స్వదేశీ ఉత్పత్తి ప్రోత్సాహం మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం కలగలిపి దేశ రక్షణ వ్యవస్థను ఒక పటిష్టమైన కోటలా మార్చడమే కేంద్రం ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. హిందూ మహాసముద్ర ప్రాంతంలో కూడా నావికాదళ ప్రభావాన్ని పెంచుతూ సముద్ర భద్రతపై రాజీ లేని పోరాటం సాగిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో శాంతిని కోరుకుంటూనే తమ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడంలో భారత్ వెనక్కి తగ్గదని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఈ విప్లవాత్మక చర్యలు భవిష్యత్తులో భారతదేశాన్ని రక్షణ రంగంలో అత్యంత శక్తివంతమైన దేశంగా నిలబెడతాయని రక్షణ రంగ విశ్లేషకులు బలంగా అభిప్రాయపడుతున్నారు. రక్షణ శాఖలో జరుగుతున్న ఈ సంస్కరణలు సైన్యం యొక్క నైతిక స్థైర్యాన్ని పెంచడమే కాకుండా సామాన్య ప్రజల్లో కూడా భద్రతా భావాన్ని కల్పిస్తున్నాయి. అగ్రరాజ్యాలకు ధీటుగా సాంకేతికతను సంతరించుకోవడం వల్ల ప్రపంచ దేశాలు ఇప్పుడు భారత్ వైపు ఆశగా చూస్తున్నాయి. రాబోయే దశాబ్ద కాలంలో భారత రక్షణ వ్యవస్థ పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేయబడి అజేయమైన శక్తిగా అవతరించనుంది. దేశం యొక్క ప్రతి అంగుళం భూమిని కాపాడటమే పరమావధిగా సాగుతున్న ఈ రక్షణ యజ్ఞం విజయవంతం కావాలని ప్రతి భారతీయుడు ఆకాంక్షిస్తున్నాడు.

# ముదిగొండలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులపై సమీక్ష

తరువాయి భాగం

ఖమ్మం, ఏప్రిల్ 09 (మనప్రజాప్రతినిధి): ముదిగొండ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న 50 పడకల ఆసుపత్రి భవనం పనులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలిస్తూ జరుగుతున్న పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ



చేశారు. నిర్దిష్ట కాలపరిమితిలో నిర్మాణాన్ని పూర్తి చేసేలా కట్టుదిట్టమైన ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పనుల్లో ఎలాంటి ఆలస్యం సహించబోదని హెచ్చరించారు.వారానికొకసారి ప్రణాళికలు సిద్ధం చేసి పనుల పురోగతిని సమీక్షించాలని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రతీ దశను సమయానికి పూర్తి చేస్తూ లక్ష్యాన్ని సాధించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. నిర్మాణ పనుల్లో సమన్వయం కీలకమని తెలిపారు. నిర్మాణ ప్రాంగణాన్ని మొత్తం సందర్శించిన భట్టి విక్రమార్క, జరుగుతున్న పనుల నాణ్యతను కూడా పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ తగ్గకూడదని స్పష్టం చేశారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆసుపత్రి నిర్మాణం ఉండాలని తెలిపారు.ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన తరువాత స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సదుపాయాలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు. పనులను వేగవంతం చేస్తూ నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులు కట్టుబడి పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు.



# కృష్ణపట్నం తీరంలో అక్రమ బోట్ పట్టివేత నిఘా కట్టుదిట్టం...



- ముఖ్యమంత్రి ఆదేశాలతో భద్రత కఠినం
- నాలుగు బోట్లు స్వాధీనం.. తీర ప్రాంతంలో కలకలం
- జువ్వలదిన్నె హార్బర్‌కు తరలింపు..విచారణ ముమ్మరం

నెల్లూరు, ఏప్రిల్ 09 (మనప్రజాప్రతినిధి): నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం పోర్టు సముద్ర తీరంలోకి అక్రమంగా చొరబడిన తమిళనాడుకు చెందిన ఒక బోటును టాస్క్ ఫోర్స్ బృందాలు అదుపులోకి తీసుకున్నాయి. సముద్ర మార్గం ద్వారా అనుమానాస్పదంగా వచ్చిన ఈ బోటును గుర్తించిన భద్రతా సిబ్బంది వెంటనే చర్యలు తీసుకుని నిలువరించారు. ఈ ఘటనతో తీర ప్రాంత భద్రతపై మరింత అప్రమత్తత అవసరమన్న భావన వ్యక్తమవుతోంది.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తీర ప్రాంత భద్రతపై జారీ చేసిన కఠిన ఆదేశాల నేపథ్యంలో, గత కొద్ది రోజులుగా సముద్ర తీర ప్రాంతాల్లో నిఘా మరింత కట్టుదిట్టం చేశారు. అనుమానాస్పద కదలికలను ముందుగానే గుర్తించి అడ్డుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతర గస్తీ నిర్వహిస్తూ భద్రతను పటిష్టం చేస్తున్నాయి.ఇటీవల కాలంలో వరుసగా అక్రమ బోట్లు పట్టుబడటం స్థానికంగా కలకలం రేపుతోంది. తాజాగా పట్టుబడిన ఈ బోటుతో కలిపి ఇప్పటి వరకు మొత్తం నాలుగు అక్రమ బోట్లు స్వాధీనం కావడం ఈ ప్రాంతంలో భద్రతా వ్యవస్థపై చర్చలకు దారితీసింది. తీర ప్రాంత ప్రజల్లో కూడా అప్రమత్తత పెరిగింది. ఆధునిక నిఘా పరికరాలు, థర్మల్ కెమెరాల సహాయంతో 24 గంటల పాటు గస్తీ నిర్వహిస్తున్న టాస్క్ ఫోర్స్ బృందాలు సముద్ర తీరంలోని ప్రతి కదలికను నిశితంగా గమనిస్తున్నాయి. చిన్నపాటి అనుమానాస్పద చర్యలను కూడా వెంటనే గుర్తించి స్పందించేలా సాంకేతిక వ్యవస్థలను వినియోగిస్తున్నారు.భద్రతా కారణాల దృష్ట్యా పట్టుబడిన బోట్లన్నింటినీ ప్రస్తుతం జువ్వలదిన్నె హార్బర్‌కు తరలించారు. అక్కడ బోట్లలోని వివరాలు, సామగ్రి, సంబంధిత వ్యక్తులపై సమగ్ర సమాచారం సేకరిస్తున్నారు. ఈ ప్రక్రియలో మరిన్ని కీలక వివరాలు బయటపడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ చొరబాట్ల వెనుక ఉన్న అసలు ఉద్దేశాలపై అధికారులు లోతైన విచారణ కొనసాగిస్తున్నారు. అక్రమ రవాణా, గూఢచర్యం లేదా ఇతర అనుమానాస్పద కార్యకలాపాల కోణంలో దర్యాప్తు జరుగుతోంది. తీర ప్రాంత భద్రతను మరింత బలోపేతం చేస్తూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

# ప్రతి బిడ్డకు విద్యా సౌకర్యాలు కల్పిస్తాం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- బోనకల్లులో విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ
- జూన్ 2 నుంచి అల్పాహార పథకం అమలు
- ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జాతీయ ప్రమాణాల విద్య లక్ష్యం





ఖమ్మం, ఏప్రిల్ 09 (మనప్రజాప్రతినిధి): రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డకు చదువుకోవడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని బోనకల్లు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.అక్షరమే అసలైన ఆయుధమని, విద్య ద్వారానే సమానత్వంతో కూడిన ఆదర్శ సమాజం సాధ్యమవుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. తెలంగాణ బిడ్డలు విద్యను ఆయుధంగా మలుచుకుని ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఏ బిడ్డ కూడా ఆకలితో బడికి వెళ్లకూడదనే లక్ష్యంతో జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు అల్పాహార పథకం ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు తెలిపారు. విద్యపై ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెడుతోందని, ఆ పెట్టుబడులు వృథా కాకుండా విద్యార్థులను ఉత్తమ మానవ వనరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డ తన సామర్థ్యానికి అనుగుణంగా చదువుకునేలా అన్ని సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలను భారీ స్థాయిలో నిర్మిస్తూ, డిజిటల్ విద్య, క్రీడా సదుపాయాలు, హాస్టల్ సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేసి ఉచితంగా నాణ్యమైన విద్య అందించనున్నట్లు వెల్లడించారు.ప్రైవేటు పాఠశాలలపై ఆధారపడకుండా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉచితంగా మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు.

# ఆపరేషన్ హిమ్‌సేతు విజయవంతం

- 48 గంటల్లో పర్యాటకుల రక్షణ పూర్తి
- దుర్భర వాతావరణంలో సురక్షిత తరలింపు
- 1321 మంది పర్యాటకులు, 84 స్థానికులు రక్షణ
- ఫుట్ బ్రిడ్జ్ నిర్మాణంతో మార్గం పునరుద్ధరణ






గ్యాంగ్టాక్, ఏప్రిల్ 09 (మనప్రజాప్రతినిధి): ఆపరేషన్ హిమ్‌సేతు కింద చిక్కుకుపోయిన పర్యాటకులను భారత సైన్యం విజయవంతంగా రక్షించింది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల మధ్య కూడా కేవలం 48 గంటల్లో ఈ రక్షణ చర్యలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పూర్తి చేయడం విశేషంగా నిలిచింది.ఈ ఆపరేషన్‌లో మొత్తం 1321 మంది పర్యాటకులతో పాటు 84 మంది స్థానికులను సురక్షితంగా తరలించారు. కఠిన పరిస్థితుల్లో కూడా సైన్యం సమన్వయంతో చర్యలు చేపట్టి ప్రతి ఒక్కరిని సురక్షిత ప్రాంతాలకు చేరవేసింది. ఈ విజయవంతమైన రక్షణ చర్యలు సైన్యం సామర్థ్యాన్ని మరోసారి చాటిచెప్పాయి.ఈ ఆపరేషన్‌ను పౌర పరిపాలన సంస్థలు, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్‌తో సమన్వయంతో అమలు చేశారు. ప్రతీ దశలో సమన్వయం కీలక పాత్ర పోషించడంతో రక్షణ చర్యలు వేగవంతంగా కొనసాగాయి. అత్యవసర పరిస్థితుల్లో సమిష్టి చర్యల ప్రాముఖ్యతను ఈ ఘటన స్పష్టం చేసింది. ప్రధానంగా మార్గం దెబ్బతినడంతో సైన్యం తక్షణ చర్యగా ఫుట్ బ్రిడ్జ్‌ను నిర్మించింది. ఈ బ్రిడ్జ్ ద్వారా రాకపోకలు పునరుద్ధరించి, పర్యాటకులను సురక్షితంగా తరలించే ప్రక్రియను సులభతరం చేసింది. ఈ చర్య ఆపరేషన్ విజయానికి కీలకంగా నిలిచింది. త్రిశక్తి కార్ప్స్ ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్‌ను అమలు చేయగా, ఈస్టర్న్ కమాండ్ పర్యవేక్షణలో మొత్తం ప్రక్రియ సాగింది. వివిధ విభాగాలు సమన్వయంతో పని చేయడం వల్ల ఎలాంటి అంతరాయం లేకుండా ఆపరేషన్ పూర్తయ్యింది. ఈ సంఘటనతో అత్యవసర పరిస్థితుల్లో భారత సైన్యం తక్షణ స్పందన, ప్రణాళికాబద్ధమైన చర్యలు, ప్రజల ప్రాణాలను కాపాడే నిబద్ధత మరోసారి వెల్లడయ్యాయి. దేశ భద్రత, ప్రజల రక్షణలో సైన్యం ఎప్పటికీ ముందుంటుందని అధికారులు స్పష్టం చేశారు.

# ఆస్ట్రేలియా బీఆర్ఎస్ అధ్యక్షుడి ఇంటికి కేటీఆర్ సందర్శన

- కుటుంబాన్ని పరామర్శ
- కరీంనగర్‌లో నాగేందర్ రెడ్డి ఇంటికి వెళ్లిన కేటీఆర్
- కుటుంబ సభ్యులతో కలిసి యోగక్షేమాలు తెలుసుకున్న నేతలు
- పార్టీ నేతల సమక్షంలో పరామర్శ కార్యక్రమం



కరీంనగర్, ఏప్రిల్ 09 (మనప్రజాప్రతినిధి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆస్ట్రేలియా బీఆర్ఎస్ అధ్యక్షుడు కాసర్ల నాగేందర్ రెడ్డి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జగిత్యాల పర్యటనకు వెళ్తున్న క్రమంలో కరీంనగర్‌లోని వారి నివాసానికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నాగేందర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కేటీఆర్ మాట్లాడి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల పట్ల బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్శన ద్వారా తెలియజేశారు. కేటీఆర్‌తో పాటు ఎంపీ దామోదర్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ మంత్రి గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పలువురు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ చైర్మన్‌లు కూడా ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.పార్టీ నేతలు కలిసి కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పరస్పరం సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భాల్లో పార్టీగా అండగా నిలవడం తమ బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు.ఈ పరామర్శ కార్యక్రమం ద్వారా పార్టీ నాయకత్వం కార్యకర్తలతో ఉన్న అనుబంధం మరోసారి స్పష్టమైంది. కష్టకాలంలో తమతో ఉన్నవారికి మద్దతుగా నిలబడటం బీఆర్ఎస్ ధ్యేయమని తెలిపారు. పార్టీ శ్రేణులు ఈ సందర్శనను అభినందిస్తూ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యకర్తల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు.

# ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపై ఫిర్యాదు

శ్రీకాకుళం, ఏప్రిల్ 09 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతి టెలివిజన్ ఛానల్‌లో ప్రసారమైన 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' కార్యక్రమంలో అవమానకర వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ వైసీపీ నేతలు ఇచ్ఛాపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ ఏప్రిల్ 4, 2026న ప్రసారమైన కార్యక్రమంలో అసత్య, దూషణాత్మక వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపించారు. ఈ వీడియోలు యూట్యూబ్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో చూసిన అనంతరం చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు.కార్యక్రమాన్ని రూపొందించిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ప్రతినిధులు, యాంకర్, ఎడిటర్, మేనేజ్‌మెంట్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. పార్టీ శ్రేణుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు స్వీకరించినప్పటికీ రసీదు ఇవ్వలేదని ఆరోపించారు. పోలీసుల వ్యవహారంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ నర్తు రామారావు, కంచిలి ఎంపీపీ దేవదాస్ రెడ్డి, కవిటి ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, మీడియా నైతిక విలువలను పాటించాలని వైసీపీ నేతలు కోరారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# పెదపాడు వట్లూరు రహదారి ప్రారంభం



ఏలూరు, ఏప్రిల్ 09 (మనప్రజాప్రతినిధి): ఏలూరు జిల్లాలో నూతనంగా నిర్మించిన పెదపాడువట్లూరు రహదారిని మంత్రి అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ రహదారి అందుబాటులోకి రావడం వల్ల స్థానిక ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు రవాణా ఇబ్బందులు తొలగిపోతాయని తెలిపారు. ఈ రహదారి ద్వారా గ్రామీణ ప్రాంతాలకు పట్టణాలతో అనుసంధానం మరింత బలపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతాయని తెలిపారు. ప్రాంతీయ అభివృద్ధికి ఇలాంటి మౌలిక సదుపాయాలు కీలకమని అభిప్రాయపడ్డారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. రహదారులు, వంతెనలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, బడేటి చంటి, ధర్మరాజు పాల్గొన్నారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు కూడా కార్యక్రమంలో పాల్గొని రహదారి ప్రారంభాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రాంతీయ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.స్థానిక ప్రజలు రహదారి ప్రారంభంతో ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని కోరుతూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.